# కుదరని పిచ్చి

"చదువు పూర్తయిందికదా! పెళ్ళి చేసుకో నాయనా. ఉద్యోగం రాకేం చేస్తుంది."

ఇంకా చదవాలని వుంది నాన్నా. యూనివర్సిటీ ఫస్టు వచ్చానుకదా. ఫారెన్‌లో చదువుకునే అవకాశాలుకూడా ఉన్నాయి. ఒక్కగా నొక్కడివి. విదేశాల కెందుకు. శారదవాళ్ళ తండ్రి ఒకటే తొందరపడుతున్నాడు. అన్ని విధాల మనకి సరితూగే సంబంధం. చేసుకున్న తర్వాత ఆలోచించుకోండి దంపతులు.

శారదకి నేనంటే ఇష్టమో లేదో కనుక్కోవాలి కదా.

కనుక్కోవడ మేమిటోయ్. ఏ కాయగూరలో పళ్ళో పట్టుకొచ్చి అత్తయ్యా అంటూ చిన్న చిన్న పనులు సాయం చేయడమూ, నీ చదువుగురించి తెలుసుకోవడము, ఇవన్నీ ఇష్టానికి గుర్తులే. నీమాట ఏమిటి?

నాకూ అభ్యంతరం లేదుగాని ఇంకా చదవాలనేదే అంతే. నిర్ణయం జరిగిపోయింది.

చూడచక్కని జంట శారద ప్రసాద్‌లది అనుకున్నారు పెళ్ళికొచ్చిన పెద్దలంతా. లోటులేని సంసారం. వెంటనే ఉద్యోగం వెతుక్కోవలసిన అవసరం లేదు. పెద్దల కోరిక మేరకు ఇంట్లోనే ఉండి చిలకల జంటలా కలకలలాడేరు నవదంపతులు. పండగలకి పది రోజులు కూడా పుట్టింట్లో ఉండలేకపోయేది శారద. ప్రసాద్‌తోపాటు రావడం అతనితోటే వెళ్ళిపోవడం. పంటల డబ్బు రాగానే నాలుచోట్లా సరదాగా తిరిగి రండర్రా అని సరిపోయినంత డబ్బు ఏర్పాట్లు చేశారు పెద్దలు. నెల్లాళ్ళు తిరిగి వచ్చేసరికి సంతోషంతో శారద మరింత చక్కగా హుషారుగా ఉంది. ప్రసాద్‌కి శారద లేనిదే గడవదు. ఒక ఏడాది గడవనేలేదు.

ఎప్పుడో రాసి మర్చిపోయిన సీటు స్టేట్స్‌లో రానేవచ్చింది. భార్యని తీసుకు వెళ్ళడం కుదరదు చదువుకుంటూ ఏదైనా జాబ్ చూసుకుంటే తప్ప. దానికి కొంత కాలం పడుతుంది. వెళ్లొద్దని శారద గోలపెట్టింది. వచ్చిన అవకాశం వదలలేకపోయాడు ప్రసాద్. వెళ్ళేరోజు దగ్గరపడేకొలదీ శారద బెంగపడిపోయి జీవంలేనిదానిలాగా తయారైంది. పాస్‌పోర్ట్, వీసా గొడవతో ప్రసాద్ హడావిడిగా ఊరెళ్ళడం రావడం. ఆమాత్రానికే నిద్రపట్టేదికాదు శారదకి. అన్నం తినబుద్ధి వేసేది కాదు.

అత్తకి ఆడపడుచులకి మరీ విడ్డూరాలుపోతుందే, మేమందరం మొగుడి జేబులో కూర్చున్నామా ? అని. విదేశాలకి వెళ్లేరోజున ప్రసాద్ శారదలు ఒకరిని ఒదలలేక ఒకరు ఏడిచేశారు అందరిముందు. పుట్టింటికి తీసుకు వెళ్ళారు శారదని, మరింత ప్రేమగా జాగ్రత్తగా చూసుకోవడానికి. నెలకో ఉత్తరం వచ్చిన రోజు తప్ప శారద మూగదానిలా ఉండిపోయేది. ఉత్తరాలు, ఫొటోలు చూసుకుంటూ ఏడ్చేది.

పల్లెటూరు, ఇరుగు పొరుగులకి విడ్డూరంగా వుంది. ఆ నోటా ఈ నోటా ఊరంతా ఇదో వార్త. చివరికి శారదకి మదపిచ్చి అని మాట వచ్చేసిం . విన్న శారద జాగ్రత్తగా వుండాలనే ప్రయత్నించేది. మొగుడిమీద అంత ఇది ఏమిటే అన్నది ఒక విధవరాలు. ఇంట్లో వాళ్ళకి పసుగ్గా వుంది. వదినకి మరీనూ మాటే పోటిగా అనేసేది. భయంతో, సిగ్గుతో నల్గురిలోనూ కూర్చోవడం, మాట్లాడటం తగ్గించేసింది. వెర్రిగా కిటికీ లోంచి ఆకాశంలోకి చూడటమే, భర్త దగ్గరకి ఎగిరిపోవాలన్నట్లు. తిండి, నిద్ర కాలక్షేపంలేక చిక్కిశల్యమై పోయింది. ప్రసాద్ రాసే ఉత్తరాలు ఆలశ్యంగా రావడం, ఒక్కోసారి రెండు నెల్లకి వచ్చేది. అది నాల్గు పేజీల ప్రేమకబుర్లు లేకుండా.

శారదకి పిచ్చి. అందరి నోటా అదే మాట. అత్తవారింట్లో నాల్గు రోజు లుంచుకోడానికి తీసుకెళ్లినవాళ్ళు వెళ్ళిపో తల్లి పచ్చని ఇంట్లో ఏడుపు ముఖం మవ్వాను అనేశారు. ప్రసాద్‌కి, నెత్తి నెక్కించుకున్నావురా దాన్ని. పిచ్చెక్కినట్లుంది అని కూడా రాశేశారు. అక్కడ ప్రసాద్‌కి చదువు, చిన్న పార్ట్‌టైం జాబ్, ఉండటానికి తింటానికి చాలని డాలర్సు కొత్తలో భార్యని తలచుకుని బాధపడేవాడు. అస్తమానం లెటర్సు రాయడానికి తీరికలేదు. డబ్బు పొదుపు కూడాను. క్రమంగా మగవాడు గనుక బిజీగా వున్నాడు గనుక, శారదని కొంచెం మరపింపచేయడం మంచిదని కొంత రాయడం తగ్గించాడు. కానీ శారదమీద అతనికి బెంగే.

తెనాలి దగ్గర వూరొకటుంది. దాని పేరు ఎరుకలపూడి. పైరులు, చెరుకు తోటలు, పెద్ద పెద్ద మామిడిచెట్లు మధ్య మెయిన్‌రోడ్డుకి దూరంగా ఒకపల్లెవుంది. ఊరి రెండుపక్కలా పెద్ద కాలువ లున్నాయి. పూర్వం ఆఊరంతా వైద్యులేనట ! పిచ్చి వైద్యులు! ఎవరికి ఏరకం పిచ్చివచ్చినా, ఎన్నాళ్ళుగావున్నా చివరికి ఈ ఊరువస్తే దాగవుతుందట. ప్రస్తుతం అక్కడ డాక్టర్లకి వైద్యశాలలు అందులో సిబ్బందితో వున్నవి నాల్గయిదు. వాళ్ళ బ్రోకర్లు ఎప్పుడూ రైల్వే స్టేషనులో, బస్టాండులో కాచుక్కూర్చుని దిగిన పిచ్చివాళ్ళని, వాళ్ళ బంధువులని పోటీలుపడి హాస్పిటల్సుకి చేరుస్తారు. అక్కడ పేషెంట్‌ని ఆహారం ఇవ్వకుండా మాడగొట్టి ఏదో రసం తాగిస్తారు. ముక్కుపొడుం లాంటిది పీల్పిస్తారు. కళ్ళలో మందు పూస్తారు. ఆ తర్వాత చావగొడతారు. బంధువులని పంపేస్తారు. ఉండనివ్వరు, రోగం కుదిరాక పెద్ద మొత్తం బిల్లు కట్టి రోగిని

# రేపటి పౌరులు

మన దేశ భవిష్యత్తు మన పిల్లలే. తల్లి ఒడి వారి మొదటి బడి జోలపాట నుండీ గురువు తల్లి. బిడ్డని తీర్చి దిద్దడం ప్రకృతిసిద్ధంగా తల్లి పెంపకం. అలాంటి తల్లి మొదట విజ్ఞానవంతురాలై వుండాలి. ప్రతిక్షణం కంటికి రెప్పలాగా కాపాడే తల్లులకు వందనాలు.

మమ్మీ, డాడీ-టాటా చదువులు మన కొద్దు. వేలిముద్రల బ్రతుకులు అసలే వద్దు. లెక్కలేనన్ని మంచి స్కూల్సు ఉన్నవి. ఖరీదైన చదువులున్నవి. కాని డొనేషన్‌లు లేందే సీటు దొరకదే!

బిడ్డల చదువు సగటు మనిషికి సవాల్ కాగా పాఠశాలలే వృత్తిగా బ్రతికే వ్యాపారస్తులున్నారు. వీధి వీధికీ ఓ పబ్లిక్‌స్కూల్ లేక కాన్వెంట్! నాలుగు ఇరుకు గదుల కాన్వెంట్లు. యూనిఫారం తక్కిన గందరగోళమంతా మామూలే. గుడ్‌మార్నింగ్ టీచర్- థాంక్యూ టీచర్- ట్వింకిల్ ట్వింకిల్ లిటిల్‌స్టార్, బా బా బ్లాక్ షీప్- ఈ చిలకపలుకులచదువు పెద్దల సర్దాకేగాని బిడ్డలకే.

---

ఇంటికి తీసుకెళ్ళడానికే మళ్ళీ రావడం. తెలిసో తెలియకో ఒకసారి చేర్చిన బంధువులు మళ్ళీ ఆ ప్రాంతాలకి కూడా రారు. ప్రాణంతో వుంటే చాలను కుంటారు తమ ప్రియబంధువు పిచ్చివాడైనా సరే.

శారదకి అందుబాటులో వున్న మంత్ర తంత్రాలు, వైద్యాలు పూర్తయినాయి. కుదరలేదు. చివరికి పిచ్చి అని తేల్చే శారు. భయంతో శారదకి నిజంగా మతిపోయినట్లయింది. భర్త తనని కిది లేస్తాడేమో అని బెంగ. పిచ్చి అని ఎరుకలపూడిలో చేర్చారు. కాళ్ళ కి చేతులకి గొలుసులతో కట్టేసి కొట్టడం,పసరు కళ్లల్లో, చెవుల్లో పోయడం మింగించడం. తిండి సరిగాలేక చిక్కిశల్యమై పోయింది. దెబ్బలకు భయపడి చెప్పినట్లు వినడం చేసింది. పిచ్చి తగ్గించేశామని డాక్టరు వెయ్యి రూపాయిలు తీసుకున్నాడు. ఈ వైద్యం సంగతి తెలిసి ప్రసాద్ నిజంగానే ఆమెని వదిలేశాడు. దాంతో శారద శాశ్వతంగా పిచ్చిదై పోయింది. మదపిచ్చి అన్నారు జనం. తలిదండ్రులు కూతురి దురవస్థకి చింతించారేగాని మళ్ళీ మాత్రం ఎరుకలపూడి వైద్యానికి త్రిప్పికెళ్ళలేదు. వార్తాపత్రికలో వార్త ఆధారంగా-ఈకథ.

మాధవి